సాక్షి మెదక్

బుధవారం । 9 । ఆగస్టు । 2023



ఎంతకాలం పడిగాపులు

సీఎంఆర్ అన్‌లోడింగ్ నత్తనడకన సాగు తుండంతో గజ్వేల్‌లో గోదాంల వద్ద రోజుల తరబడి వాహనాలు నిలిచిపోతున్నాయి. 8లో



అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

చిన్నశంకరంపేట మండలంలోని మీర్జాపల్లి, గవ్వలపల్లి, గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి నిధులు మంజూరు చేశారు. 9లో

జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

మెదక్ కలెక్టరేట్: ఈ నెల 22, 23 తేదీల్లో స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించను న్నట్లు జెడ్పీసీఈఓ వెంకట శైలేష్ ఓ ప్రకట నలో తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత అధ్యక్షతన 22న వ్యవసాయం, స్త్రీ, శిశు, సాంఘిక సంక్షేమం, 23న గ్రామీణాభివృద్ధి, విద్యా, ఆరోగ్యం, ఆర్థిక ప్రణాళిక పనులపై సమావేశాలు ఉంటాయన్నారు.

న్యూస్‌రీల్

మహిళా సాధికారతే లక్ష్యం



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ ఏపీడీ భీమయ్య

పెద్దశంకరంపేట(మెదక్): మహిళా సాధికారత ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఓ అడిషనల్ పీడీ భీమయ్య అన్నారు. మంగళవారం పెద్దశంక రంపేట, టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ మండ లాల ఐకేపీ సిబ్బందితో స్త్రీశక్తి భవన్‌లో బ్యాం కు లింకేజీ, స్త్రీనిధి రుణాలపై సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారిగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. బ్యాంకు లింకేజీ రుణా లను పెండింగ్‌లో ఉంచకుండా రెగ్యులర్‌గా చెల్లించేలా మహిళలకు అవగాహన కల్పించాల న్నారు. కార్యక్రమంలో డీపీఎంలు ప్రకాష్, మోహన్‌కెన్నడీ, మెర్సీ, వెంకట్, రాము, డీఎం జీలు నాగరాజు, దత్తు, లాలునాయక్, ఏపీఎం లు గోపాల్, సంగీత, నాగరాజు, రామకృష్ణ, శ్రీనిధి ఆర్ఎం.గంగారం, మేనేజర్ పరమేశ్వరి తదితరులున్నారు.

బస్సు కోసం రోడ్డెక్కిన విద్యార్థులు



నిరసన తెలుపుతున్న విద్యార్థులు

హవేళీఘనపూర్: సమయానికి బస్సులు నడ పాలని కోరుతూ విద్యార్థులు మంగళవారం మెదక్– బోధన్ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని పోచమ్మరాల్ నుంచి మెదక్ పట్టణానికి ప్రతీ రోజు స్కూల్స్, కళాశా లల్లో చదివే విద్యార్థులు వెళుతుంటారని, సమ యానికి బస్సు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద యం, సాయంత్రం తరగతులను వదిలి బస్టాండ్‌కు రావాల్సి వస్తోందని, ఈ విషయం పై ఆర్టీసీ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని అన్నారు. విద్యార్థుల నిరసనతో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఆనంద్‌గౌడ్ అక్కడకు చేరుకొని ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.

నల్లపోచమ్మకు పూజలు



పూజలు చేస్తున్న మఠం భిక్షపతి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికి నల్లపోచమ్మదేవిని మంగళవారం రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి దర్శిం చుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారి శివప్ప పూజలు చేసి ప్రసాదం అం దించారు. ఆలయ కమిటీ సభ్యులు మఠం భిక్ష పతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో అలయ అధికారులు వెంకట్‌రెడ్డి, ధర్మ కర్తలు పాల్గొన్నారు.

ధర్నాకు తరలి రావాలి



కరపత్రం విడుదల చేస్తున్న తపస్ నాయకులు

మెదక్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న కలెక్టరేట్ ఎదుట నిర్వహిం చే ధర్నాకు ఉపాధ్యాయులు తరలి రావాలని తపస్ జిల్లా అధ్యక్షుడు జిడ్డి ఎల్లం కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశా లలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఉపాధ్యాయులతో కలిసి విడుదల చేశారు. సీపీ ఎస్ రద్దు, భాషా పండితుల ప్రమోషన్స్, మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకుల అధ్యాప కుల సమస్యల సాధనకు తలపెట్టిన ఈ కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మెదక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి నర్సింలు, మధుమోహన్, ఉపాధ్యాయులు వెంకటేష్, వీరేందర్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను అమలు చేయాలి

సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎం ప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ అధ్య క్షుడు కర్రొళ్ల దేవయ్య డిమాండ్ చేశారు. దేశం లోని ఐదు రాష్ట్రాల్లో పాత పెన్షన్ విధానం అమలు చేస్తున్నారని, ఇక్కడ కూడా అమలు చేయాలని కోరారు.



డ్యామ్ కింద పచ్చని పొలాలు

పోచారం.. అందాలు అబ్బురం



పోచారం డ్యామ్

ఇటీవల కురిసిన వర్షాలతో పోచారం డ్యామ్ నిండుకుండలా మారింది. చుట్టూ ఆహ్లాద వాతావరణం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. ఎత్తైన గుట్టపై నుంచి చూస్తే డ్యామ్ కింద పచ్చని పంట పొలాలు కనువిందు చేస్తున్నాయి. అబ్బురపరుస్తున్న ఈ సుందర దృశ్యాలను వీక్షించేందుకు హైదరాబాద్ నగరం నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలి వస్తున్నారు.

- హవేళీఘనపూర్

ఆదాయ వనరుగా వనాలు



అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా

కలెక్టర్ రాజర్షిషా

కొల్చారం(నర్సాపూర్): గ్రామాల్లో ఏర్పాటు చేసే సంపద వనాలు భవిష్యత్‌లో పంచాయతీలకు ఆదాయ వనరులుగా మారతాయని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. మంగళవారం కొల్చారం మండలం వెంకటాపూర్ అటవీ ప్రాంతం, చిన్నఘనాపూర్ నీటిపారుదల శాఖ పరిధిలోని స్థలాలను అధికారు లతో కలిసి పరిశీలించారు. వెంకటాపూర్ సంపద వనంలో మొక్క నాటి, అధికారులకు పలు సూచ నలు చేశారు. హరితహారంలో భాగంగా జిల్లాలో 36 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నా మని, ఇప్పటివరకు 75 శాతం మొక్కలు నాటినట్లు తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున పంచాయతీ పరిధిలో 750 మొక్కలు నాటాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. అధికా రులు, ప్రజాప్రతినిధులు విధిగా పాల్గొనాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కేంద్రం నిర్వాహకుడికి సూచించారు. ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులపై అడిగి తెలుసు కున్నారు. ఆయనతో డీఆర్డీడీఓ సాయిబాబా, పం చాయతీరాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి, నీటిపా రుదల శాఖ ఈఈ శ్రీనివాస్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, డీఈఓ రాధా కిషన్, పీఆర్ డీఈ జగదీశ్వర్, కౌడిపల్లి ఏడీఏ పుణ్యవతి, సర్పంచులు కిష్టయ్య, ఇందిరా ప్రియదర్శిని, ఉమాదేవి, నర్సా పూర్ అటవీశాఖ అధికారి మనోజ్ కుమార్, ఎం పీడీఓ గణేష్ రెడ్డి, ఎంఈఓ నీలకంఠం, ఏఓ శ్వేతా కుమారి, ఏఈలు మహేష్, ఇర్ఫాన్, ఏపీఓ మహిపాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

లబ్ధిదారుల ఎంపిక వేగిరం చేయాలి

మెదక్ కలెక్టరేట్: జిల్లాలో రెండో విడత దళితబంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాజర్షిషా అధికారులకు ఆదేశించారు. మం గళవారం కలెక్టరేట్‌లో తహసీల్దార్లు, ఎంపీడీఓలతో సమావేశం నిర్వహించారు. ఈ పథకంలో బ్యాంక్ లింకేజీ లేకుండా ఎస్సీ కుటుంబాలకు వందశాతం సబ్సిడీపై ప్రభుత్వ సాయం అందుతుందన్నారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి, పం చాయతీ నోటీస్ బోర్డులో ఉంచాలన్నారు. గ్రామం లో యూనిట్ వారీగా అర్హులను డ్రా ద్వారా ఎంపిక చేయాలన్నారు. ఈ పథకం నిరంతర కార్యక్రమమని అందోల్, నారాయణఖేడ్, మెదక్ నియోజకవర్గాల్లో ఎంపికై న లబ్ధిదారులకు అవ గాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ రమేశ్, జెడ్పీసీఈఓ శైలేష్, డీఆర్డీఏపీడీ శ్రీనివాస్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ జాన కీరామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలి

ఆయిల్‌పామ్ సాగుపై రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ రాజర్షిషా అధికారులకు సూచించారు. మం గళవారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి, అధికారులతో కలిసి ఆయిల్‌పామ్ సాగుపై సమా వేశం నిర్వహించారు. జిల్లాలో 5వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పెట్టుకున్నామని, 2024 మార్చి 31 లోగా ప్లాంటేషన్ పూర్తి చేయా లన్నారు. ఈ ఏడాది మొక్కలు పంపిణీ, వచ్చే ఏడాది నర్సరీలను ప్రారంభిస్తామన్నారు. ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన పంట సాగు చేస్తే దీర్ఘకాలిక లాభాలు వస్తాయని, ఆయిల్‌పామ్ సాగులో జిల్లాను అగ్రభాగాన నిలపాలని కోరారు. మలేషియన్ శాస్త్రవేత్త డాక్టర్ రంగనాయకులు, లివింగ్ ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతిని ధులు, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్, ప్రజాప్ర తినిధులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

కమీషన్ రెట్టింపు

రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



మంత్రి హరీశ్‌రావుతో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రేషన్ డీలర్లు

మెదక్ మున్సిపాలిటీ: రేషన్ డీలర్లకు ఇచ్చే కమీష న్‌ను ప్రభుత్వం రెట్టింపు చేసిందని రేషన్ డీలర్ల సం ఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్‌తో రేషన్ డీలర్ల సంఘం నాయకులు జరిపిన చర్చలు సఫలమైనట్లు పేర్కొన్నారు. ప్రజా పంపిణీ వ్యవ స్థలో దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ డీలర్ల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుంద న్నారు. రేషన్ డీలర్లు ఇచ్చిన 30 డిమాండ్లను పరి ష్కరించామని, గతంలో క్వింటాలుకు రూ.70 కమీషన్ ఉండగా ప్రస్తుతం రూ.140 ఇచ్చేందుకు అంగీకరించామన్నారు. డీలర్లకు రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం కోసం కార్డులను అందిస్తామని, కరో నాతో చనిపోయిన డీలర్ల స్థానంలో వారసులకు, డీలర్ షిప్ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.

సీఎంకు కృతజ్ఞతలు

మెదక్: రేషన్ డీలర్ల కమీషన్‌ను పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న డీలర్ల సమస్యను పరిష్కరించడంపై సం తోషం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేసిన మం త్రులు హరీశ్‌రావు, గంగుల కమలాకర్, గౌరవ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి కృ తజ్ఞతలు తెలిపారు

అర్హులకు 'డబుల్' ఇళ్లు ఇవ్వాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్

మెదక్/నర్సాపూర్/నిజాంపేట(మెదక్): రాష్ట్రంలో అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 10న మెదక్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ తెలిపారు. మంగళ వారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధి కారంలోకి వచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ వైఫల్యాలపై ప్రజలతో కలిసి పోరాడుతామన్నారు. ర్యాలీకి హుజూరాబద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు హాజరవుతార ని, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆయనతో మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, నాయకులు ఉన్నారు.

తరలి రావాలి

బీజేపీ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో నిర్వహించే ర్యాలీకి ప్రజలు తరలి రావాలని బీజేపీ జిల్లా అధి కార ప్రతినిధి నందు జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయనతో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ఉపా ధ్యక్షుడు అనుపాటి రాజిరెడ్డి, చంద్రశేఖర్, కుమార్, ధర్మారెడ్డి, గజం రాజు, ప్రణయ్ కుమార్, రేగుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొనాలి..

అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని కోరుతూ పట్టణంలో చేపట్టే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్ మంగళవారం కోరారు. ఆయనతో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఎక్కల దేవి మధు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బక్కవారి శివ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజు, మహిళ మోర్చ పట్టణ అధ్యక్షు రాలు ప్రవళిక ఉన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం



సమావేశమైన అధికారులు

కేపీఐ సర్వే ప్రతినిధి సోహిని

మెదక్ కలెక్టరేట్: మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేపీఐ (కీ పర్ఫామెన్స్ ఇండి కేట్స్) సర్వే ప్రతినిధి సోహిని అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లో ముఖ్య ప్రణాళిక అధికారి కృ ష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో డీఈఓ రాధాకిషన్, డీఎంహెచ్ఓ చందునాయక్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి బ్రాహ్మజీ పాల్గొన్నారు. సోహిని మాట్లాడుతూ తల్లులు, చిన్న పిల్లల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక పాఠశా లల పిల్లల అభ్యసన స్థాయిని గుర్తించేందుకు ఎం పిక చేయబడిన గృహాల్లో సర్వే చేస్తామని, రిపోర్ట్ ఆధారంగా మెరుగైన అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

పశువైద్యం.. బహుదూరం

- జిల్లాలో సగానికి పైగా ఖాళీలు
- 77 పోస్టులకు ఉన్నది 36 మందే
- పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు
- ఆందోళనలో పశుపోషకులు

మెదక్: జిల్లాలో పశువైద్యం అందని ద్రాక్షగా మారింది. వెటర్నరీశాఖలో ఖాళీలు ఏళ్లుగా భర్తీ కాకపోవడంతో గ్రామాల్లో పశువైద్యులు, సిబ్బంది అందుబాటులో లేక పశువులకు సకాలంలో చికిత్స అందటంలేదు. వైద్యుడు ఉన్న చోట అసిస్టెంట్లు లేక, అసిస్టెంట్లు ఉన్న చోట వైద్యుడి కొరత ఉం టోంది. జిల్లాలో 77 పోస్టులకు గాను 36మంది వైద్య సిబ్బంది ఉండడంతో పూర్తిస్థాయిలో జీవాలకు చికిత్స అందడంలేదు. ఒక్కో అధికారికి రెండు మూడు ఆస్పత్రుల ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగిస్తున్నారు. దీంతో అధికారులు ఎప్పుడు ఎక్కడ అందుబాటులో ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది.

ప్రైవేట్‌కు పరుగు..

మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పశువైద్య కేం ద్రాల్లో మందులు, వైద్యులు అందుబాటులేక పశు పోషకులు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది జిల్లాలో సుమారు 20 పశువులకు లంపిస్కిన్ వ్యాధి సోకింది. ఇందులో మూడు పశువులు మృత్యువాత పడ్డాయి. గ్రామాల్లో వీధి కుక్కలు కరిచినా, ఏదైనా గాయాలైనా, వ్యాధుల భారిన పడినా.. సమ యానికి వైద్యుడు లేకపోవంతో ప్రైవేట్ వ్యక్తుల వద్దకు పరిగెడుతున్నారు. చిన్న శంకరంపేట మండ లంలోని మడుర్, కోరిపల్లి, వెల్దుర్తి మండలం మం గల్పర్తి, మెదక్ మండలం మాచవరంలో వైద్యుల పోస్టులు, ఘనపూర్ మండలంలో రాజపేట, పాప న్నపేట మండలం ఎల్లాపూర్ ఎల్ఎస్ఏ పోస్టులు, పొడిచంపల్లి, వెల్దుర్తి మండలం ఉప్పు లింగాపూ ర్‌లో జేవీఏ పోస్టుతో పాటు పాపన్నపేట మండలం ఇసుంపేట, కొత్తపల్లి, కుర్తివాడ, వెటర్నరీ ఆస్ప త్రిలో ఖాళీలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఖాళీలను భర్తీ చేయాలని, మందులు సరఫరా చేసి పశువులకు నాణ్యమైన వైద్యం అందించేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా..

మెదక్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరు. ఎక్కువగా ప్రజలు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగి స్తున్నారు. జిల్లాలో సుమారు 1.59 లక్షల పశు వులు, 6 లక్షల గొర్రెలు, 1.52 లక్షల మేకలు ఉన్నాయి. గ్రామాల్లో మూగజీవాలు ఎక్కువగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులకు గురై చనిపో తుంటాయి. గాలికుంటు, చిటుకు, పుట్రాట్ లాంటి వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తుంటాయి. సకాలంలో వీటికి మందులు, టీకాలు వేయించ కపోతే వ్యాధి తీవ్రత పెరిగి మృతిచెందే ప్రమాదం ఉంటుంది. జిల్లాలో 41 చోట్ల పోస్టులు ఖాళీగా ఉండడంతో గ్రామాల్లో పశు వైద్య సిబ్బంది లేక వైద్యం అంతంతమాత్రంగా అందుతోంది. సీజనల్ సమయంలో సోకే గాలి కుంటు టీకాలను సకాలంలో వేసేవారు లేక పశు వులు రోగాల బారిన పడుతున్నాయి. గతేడాది సుమారు 25వేల పశువుకుల టీకాలు వేసినట్లు అధికారుల లెక్కలు చెబుతున్నా.. సిబ్బంది కొరతతో క్షేత్రస్థాయిలో లక్ష్యం నెరవేరడంలేదనే విమర్శలున్నాయి.



మెదక్ జిల్లా కేంద్రంలోని వెటర్నరీ ఆస్పత్రి

ఖాళీల వివరాలు:

ఉండాల్సిన పోస్టులు	ఉన్నవారు	ఖాళీలు
29 మంది డాక్టర్లు	14	15
28 వెటర్నరీ అసిస్టెంట్లు	18	10
20 లైవ్‌స్టాక్ అసిస్టెంట్లు	04	16

దుర్గమ్మకు వినూత్న మొక్కు

పాపన్నపేట(మెదక్): ఏడుపాయల దుర్గ మ్మకు ఓ భక్తుడు చిల్లర నాణాలతో మొక్కు చెల్లించుకున్నాడు. మెదక్ పట్టణానికి చెందిన శ్రవణ్‌గౌడ్ గతంలో అమ్మవారి దగ్గర నాణాలు తీసుకెళ్లాడు. అది తనకు కలిసి రావడంతో రూ.85వేల చిల్లర నాణాలను సేక రించి మొక్కుగా చెల్లించుకున్నట్లు తెలిపారు.



మొక్కు చెల్లించుకుంటున్న శ్రవణ్

క్లుప్తంగా

చికిత్స పొందుతున్న కార్మికుడి మృతి

పటాన్‌చెరు టౌన్‌: చికిత్స పొందుతూ కార్మికుడు మృతిచెందాడు. ఈ సంఘటన బీడీఎల్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ శివ కుమార్‌ కథనం ప్రకారం... ఛత్తీస్‌గఢ్‌కు చెందిన తాప్సి కుమార్‌ చంద్ర(26) మండలంలోని నందిగామలో ఉండి సవారియా పైప్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌లో పని చేసుకునేవాడు. గత శుక్రవారం క్రేన్‌ సహకారంతో పైపులు తీసుకెళ్తుండగా కింద పడ్డాడు. ఇది గమనించకుండా డ్రైవర్‌ వాహనం పోనివ్వడంతో అతడి రెండు కాళ్లకు గాయాలు కాగా, చికిత్స కోసం పటాన్‌చెరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించడం తెలిసిందే. అక్కడ చికిత్సపొందుతున్న అతడు సోమవారం రాత్రి మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులు ఇంగ్లిష్‌పై పట్టుసాధించాలి



జెడ్పీ స్కూల్‌లో డీఈఓ

మర్కూక్‌(గజ్వేల్‌): ప్రాథమిక పాఠశాల స్థాయిలో ఆంగ్ల బోధన నైపుణ్యాలు పెంపొందించడానికి ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి కోరారు. జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల మర్కూక్‌లో మండలస్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్‌ ఉపాధ్యాయ శిక్షణ సమావేశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా శిక్షణ తరగతులను అమలు చేయాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, నోడల్‌ ఆఫీసర్‌ సుగుణకర్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చర్చలు సఫలం



చర్చలో మిల్లర్లు, సీఐటీయూ నేతలు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రైస్‌ మిల్లర్‌ అసోసియేషన్‌, మిల్లు మేస్త్రీల మధ్య మంగళవారం జరిగిన చర్చలు సఫలమైయినట్లు రైస్‌ మిల్లర్‌ అసోసియేషన్‌ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మేస్త్రీల వేతనం పెంపుపై ఒప్పందం చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో వంగపల్లి వెంకటేశం, రాజేశం, బుచ్చిరాములు, నేతినారాయణ, సుధాకర్‌ రాజు, లక్ష్మణ్‌, సీఐటీయు నాయకులు ఆముదాల మల్లారెడ్డి, దాసరి కళావతి, రాళ్లబండి నాగరాజు, మేస్త్రీలు పాకరాజు, దుర్గారెడ్డి, ప్రవీణ్‌,మల్లేశం, లింగం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల నిరీక్షణ

వట్‌పల్లి(అందోల్‌): జోగిపేటలోని బాలికల ఉన్నత పాఠశాల గేటు మంగళవారం ఉదయం 9.20 గంటల వరకు తెరచుకోలేదు. దీంతో విద్యార్థినులంతా ఎదురుగా ఉన్న ఆస్పత్రి ముందు 15 నిమిషాలపాటు నిరీక్షించారు. ఈ విషయమై ఎంఈఓ కృష్ణ వివరణ కోరగా పాఠశాల గేట్‌ తాళాలు ఉన్న ఉపాధ్యాయిని అనారోగ్యంతో బాధపడుతున్నందువల్ల ఆలస్యంగా తెరిచారన్నారు.

ఎంతకాలం పడిగాపులు?

సీఎంఆర్‌ అన్‌లోడింగ్‌ నత్తనడకన సాగుతోంది. రోజుల తరబడి వాహనాలు పడిగాపులు పడుతున్నాయి. గజ్వేల్‌లో సమీపంలోని గోదాంలను ఎఫ్‌సీఐ తీసుకుని దిగుమతి చేసుకుంటే రవాణా భారం తగ్గనుంది. గజ్వేల్‌కు రైల్వే లైన్‌ ఉంది. ఇప్పటికే రేక్‌ ఏర్పాటు చేశారు.

- స్టోరేజీ సామర్థ్యం లేక చర్లపల్లిలో దించుకోని ఎఫ్‌సీఐ
- వెయిటింగ్‌ చార్జీల భారం పడుతుందంటున్న మిల్లర్లు
- ఇప్పటివరకు 25 శాతమే ఎఫ్‌సీఐ దిగుమతి
- నగటున రోజుకు 45 లారీల ఎదురుచూపు



చర్లపల్లి ఎఫ్‌సీఐ గోదాంల వద్ద బారులు తీరిన లారీలు

2022–23 వానాకాలానికి గాను రా రైస్‌ను 25శాతం మాత్రమే ఎఫ్‌సీఐ తీసుకుంది. ఎఫ్‌సీఐకి రా రైస్‌ 2,04,993 మెట్రిక్‌ టన్నులు కేటాయించగా ఇప్పటి వరకు 51,591 మెట్రిక్‌ టన్నులే తీసుకుంది. ఇంకా 1,53,402 మెట్రిక్‌ టన్నుల బియ్యం తీసుకోవాల్సి ఉంది. 2022–23 యాసంగిలో రా రైస్‌1,77,986 మెట్రిక్‌ టన్నుల కేటాయించగా, ఇప్పటి వరకు ఒక్క గింజ తీసుకోలేదు. అలాగే ఎఫ్‌సీఐకి బాయిల్డ్‌ రైస్‌ 59,002 మెట్రిక్‌ టన్నుల కేటాయించగా, 11,078 మెట్రిక్‌ టన్నులు బియ్యం తీసుకోగా, ఇంకా 47,924 మెట్రిక్‌ టన్నులు తీసుకోవాల్సి ఉంది.

సాక్షి, సిద్దిపేట : స్టోరేజీ సామర్థ్యం లేక కస్టమ్‌ మిల్లింగ్‌ రైస్‌(సీఎంఆర్‌)ను ఎఫ్‌సీఐ(భారత ఆహార సంస్థ) దించుకోకపోవడంతో రోజుల తరబడి లారీల లోడ్‌తో పడిగాపులు కాస్తున్నారు. దీంతో కిరాయి భారమవుతోందని రైస్‌ మిల్లర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా సీఎంఆర్‌ను చర్లపల్లిలోని ఎఫ్‌సీఐ గోదాంలలో దిగుమతి కోసం కేటాయించారు. రోజుకు సుమారుగా 80 లారీల బియ్యాన్ని సీఎంఆర్‌ చేసే సామర్థ్యం ఉంది. కానీ రోజుకు సుమారుగా 34 లారీల బియ్యాన్నే దిగుమతి చేసుకుంటున్నారు. జిల్లా నుంచి రోజుకు సగటున 45 లారీలు వారం రోజులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. 12 రోజుల్లో 550 లారీల బియ్యాన్ని సరఫరా చేయగా ఇప్పటి వరకు 416 లారీల బియ్యంనే దిగుమతి చేసుకున్నాయి. దీంతో సీఎంఆర్‌ నత్తనడకన సాగుతోంది. గజ్వేల్‌ సమీపంలోని గోదాంలను ఎఫ్‌సీఐ తీసుకుని దిగుమతి చేసుకుంటే రవాణా భారం తప్పడంతో పాటు వెంట వెంటనే వ్యాగన్‌ల ద్వారా పంపించే అవకాశం ఉంటోంది.

గజ్వేల్‌లో ఎఫ్‌సీఐ గోదాంలను ఏర్పాటు చేయాలి

గజ్వేల్‌లో రైల్వే లైన్‌ ఉండటంతో ఇప్పటికే రేక్‌ను ఏర్పాటు చేశారు. ఎఫ్‌సీఐ వారు పలు గోదాంలను తీసుకుని వ్యాగన్‌లు గజ్వేల్‌కు తీసుకువచ్చి ఎగుమతి చేస్తే రవాణా భారంతో పాటు, పడిగాపుల బాధలు తప్పనున్నాయి. సిద్దిపేట జిల్లా కేంద్రం నుంచి చర్లపల్లికి సుమారుగా 100 కిలో మీటర్లు ఉంటోంది. అదే గజ్వేల్‌లో ఎఫ్‌సీఐ గోదాంలను ఏర్పాటు చేస్తే 60 కిలో మీటర్లు తగ్గడంతోపాటు లారీలు దిగుమతి కష్టాలు తప్పనున్నాయి. ముట్రాజ్‌పల్లి, గొల్లపల్లి, అక్కారం, చేబర్తిలలో ఒక్కొక్కటి 10వేల మెట్రిక్‌ టన్నుల చొప్పున సామర్థ్యం ఉన్న గోదాంలు అందుబాటులో ఉన్నాయి. అలాగే హెచ్‌ఎన్‌టీ(హ్యాండ్లింగ్‌ అండ్‌ ట్రాన్స్‌పోర్టు) కాంట్రాక్టర్‌ ఉన్నప్పటికీ లారీల నుంచి గోదాంలకు, గోదాంల నుంచి వ్యాగన్‌కు బియ్యం ఎగుమతికి హమాలీలు, ట్రాన్స్‌ పోర్టును ఎఫ్‌సీఐ నియమించాలి. ఇలా చేస్తే ద్వారా రవాణా భారం తగ్గడంతో పాటు లారీల ఇబ్బందులు, మిల్లర్లకు అదనపు భారం తప్పనుంది.

ఆలస్యమవుతోంది..

జిల్లాలో 80 లారీల బియ్యం సరఫరా చేసే సామర్థ్యం మిల్లర్లకు ఉంది. చర్లపల్లిలో గోదాంలలో బియ్యాన్ని ఎఫ్‌సీఐ దించుకోకపోవడంతో లారీలు క్యూ కడుతున్నాయి. దీంతో జిల్లాలో సీఎంఆర్‌ ఆలస్యం మవుతోంది.

–హరీశ్‌, డీఎం, సివిల్‌ సప్లయ్‌ కార్పొరేషన్‌

బియ్యం దిగుమతికి కాంట్రాక్టర్‌ను పిలుస్తారు

గజ్వేల్‌లో నుంచి ఎఫ్‌సీఐ బియ్యం సరఫరాకు ప్రయత్నాలు చేస్తున్నాం. త్వరలో బియ్యం దిగుమతికి కాంట్రాక్టర్‌ను పిలుస్తాం. గోదాంలను ఎఫ్‌సీఐ అనుమతి త్వరలో తీసుకుంటోంది.

– అజహరుద్దీన్‌, ఎస్‌డబ్ల్యూసీ మేనేజర్‌

ఏడుగురు జూదరుల అరెస్టు



నిందితుల అరెస్టు చూపుతున్న సీఐ, ఎస్‌ఐ

జహీరాబాద్‌: పట్టణంలోని రాయల్‌కాలనీలో గల యాకూబ్‌ ఇంట్లో మూడు ముక్కల ఆట ఆడుతుండగా మంగళవారం పోలీసులు దాడి చేసి ఏడుగురు జూదరులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.69,480లు, పేక ముక్కలు, 7 సెల్‌ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు పెద్దగొల్ల భరత్‌, పోగలి బాగారెడ్డి, బి.అడివప్ప, రవీందర్‌ రెడ్డి, రాజిరెడ్డి, బోయిని రాములు, ముజమ్మిల్‌, బంటు సంపత్‌ను కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌ పేర్కొన్నారు. ఎవరైనా పేకాట ఆడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మొక్కజొన్న పైరులో అడవి పందుల హల్‌చల్‌



ధ్వంసమైన మొక్కజొన్న పైరు

నిజాంపేట(మెదక్‌): మండల పరిధిలోని నందిగామకు చెందిన ఎడ్ల మల్లారెడ్డి మొక్కజొన్న(30 గుంటల భూమి) పంటను సోమవారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. ప్రభుత్వం తనను అదుకోవాలని బాధితులు కోరుతున్నాడు.

పార్టీలకతీతంగా పథకాలు

- ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



పింఛన్‌ పెంపు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్‌: పార్టీలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి బీఆర్‌ఎస్‌ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని 290 మంది దివ్యాంగులకు రూ.4వేల పింఛన్‌ పెంపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు ఇచ్చే రూ.200 పింఛన్‌ సైతం వారి పార్టీ వారికే అందించేవారని విమర్శించారు. ఇవాళ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. అయితే ఖేడ్‌ మండలం హంగిర్గాకు చెందిన కాంగ్రెస్‌ నాయకులు తులసీరాం, రాజు, బిక్కునాయక్‌, ప్రకాష్‌ తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ రుబీనానజీబ్‌, వైస్‌ చైర్మన్‌ పరశురాం, కమిషనర్‌ మల్లారెడ్డి, కౌన్సిలర్లు సంధ్యారాణి రామకృష్ణ, నర్సింహులు, మాజీద్‌, కోఆప్షన్‌ సభ్యులు అంబదాస్‌, ముజమ్మిల్‌, కొమ్ముశేఖర్‌, గౌస్‌చిస్తి పాల్గొన్నారు.

నంబర్‌ ప్లేట్లపై నజర్‌

- చెడ్డీగ్యాంగ్‌ సంచరిస్తోందని పోలీసులకు సమాచారం
- ఇప్పటికే 8 వాహనాల సీజ్‌



స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహిస్తున్న పోలీస్‌ అధికారులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): నంబర్‌ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఆటోలలో చెడ్డీ గ్యాంగ్‌ తిరుగుతుందన్న ప్రచారం మేరకు పోలీసులు ఇటువంటి వాహనాలను జాతీయ రహదారి, కాలనీల్లో ప్రత్యేక డ్రైవ్‌లో సీజ్‌ చేసి కేసు నమోదు చేస్తున్నారు. కొంత మంది వాహనదారులు ట్రాఫిక్‌ చలాన్లు తప్పించుకోవడం కోసం ప్లేటు సగం విరగొట్టడం, ఒక అంకెను తొలగిస్తున్నట్లు వీరి దృష్టికి వచ్చింది. సోమవారం 8 వాహనాలు పైగా సీజ్‌ చేశారు. నంబర్‌ ప్లేట్‌ లేని వాహనాలు ఎక్కడైనా తిరుగుతుంటే స్థానికులు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. వాహన ప్రయాణ సమయంలో తప్పనిసరిగా లైసెన్స్‌, ధ్రువీకరణ పత్రాలు ఉండాలని సూచిస్తున్నారు. ప్రజల భద్రతే తమ లక్ష్యమని చెబుతున్నారు.

కఠిన చర్యలు తప్పవు



నంబర్‌ ప్లేట్‌ లేని వాహనాలపై తిరిగితే చర్యలు తప్పవు. స్టేషన్‌ పరిధిలో స్పెషల్‌ డ్రైవ్‌ నిర్వహించి అలాంటి వాటిని స్వాధీనం చేసుకొని యజమానులపై కేసులు సమోదు చేస్తున్నాం. ఎవరైనా అలా తిరిగితే పోలీసులకు సమాచారం అందించండి. చిన్నారులకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులు, వాహన యాజమాన్యంపై చర్యలు తీసుకుంటాం.

–నరేందర్‌ రెడ్డి, సర్కిల్‌ ఇన్‌స్పెక్టర్‌ రామచంద్రాపురం

పది శాతం ప్రివిలేజ్‌ ఫీజు తగ్గించాం

- ఉమ్మడి మెదక్‌ జిల్లా డిప్యూటీ కమిషనర్‌ హరికిషన్‌



మాట్లాడుతున్న హరికిషన్‌

సిద్దిపేటకమాన్‌: జిల్లాలోని మద్యం దుకాణాల 2023–25 సంవత్సరానికి లైసెన్స్‌ కోసం టెండర్లకు దరఖాస్తు చేసుకోవాలని, ప్రివిలేజ్‌ ఫీజును 13.6 నుంచి 10 శాతానికి తగ్గించామని వెల్లడించారు. ఉమ్మడి మెదక్‌ జిల్లా డిప్యూటీ కమిషనర్‌ హరికిషన్‌ అన్నారు. మంగళవారం సిద్దిపేటలోని ఎక్సైజ్‌ స్టేషన్‌లో జిల్లా ఎక్సైజ్‌ సూపరింటెండెంట్‌ శ్రీనివాస మూర్తితో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్‌, చేర్యాల, మిరుదొడ్డి సర్కిల్‌ పరిధిలో 93 మద్యం దుకాణాలు ఉన్నాయని, వాటిలో 16 గౌడ కమ్యూనిటీ, 9 ఎస్సీ వర్గాలకు డ్రా పద్ధతిలో రిజర్వేషన్‌ కల్పించామన్నారు. మిగతా 68 షాపులకు ఓపెన్‌ టెండర్‌ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 39 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. టెండర్‌ దరఖాస్తులు నేరుగా సిద్దిపేటలోని ఎక్సైజ్‌ కార్యాలయంలో 9 కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ నెల 18 వరకు దరఖాస్తులు స్వీకరించి, 21న సిద్దిపేట విపంచి కళా నిలయంలో డ్రా పద్ధతిన కేటాయింపులు ఉంటాయని వివరించారు. సమావేశంలో సిద్దిపేట ఎక్సైజ్‌ సీఐ శ్రీనివాస్‌, ఎస్‌ఐ కిరణ్‌, ఆయా సర్కిళ్ల ఎస్‌ఐలు, సిబ్బంది రవి, చాణిక్య, బాలమణి, శ్రీధర్‌, భాను తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టుపై మంచి ఫలితాలు తీసుకురావాలి

సదాశివపేట (సంగారెడ్డి): తొలిమెట్టు కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు తీసుకురావాలని రాష్ట్ర పరిశీలకురాలు రమణి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం సదాశివపేట పట్టణంలోని సెయింట్‌ ఆన్స్‌ పాఠశాలలో తొలిమెట్టు శిక్షణ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు రోజుల తొలిమెట్టు శిక్షణలో భాగంగా తెలుగు, గణితం, ఆంగ్లం విషయాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో సూచించిన అంశాల పట్ల మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్పీ ఉజ్వల, మండల విద్యాధికారి అంజయ్య, ఎంఎన్‌ఓ రుద్రప్ప, సీఆర్పీలు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తు గడువు పెంచాలి

కొండాపూర్‌(సంగారెడ్డి): గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మంగళవారం పేర్కొన్నారు. సొంత ఇంటి స్థలం ఉన్న వారు గృహలక్ష్మి కింద ఇళ్లు నిర్మించుకోవడానికి ఈనెల 10లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ గడువు సరిపోదని, మరో నెలరోజులకు పొడిగించాలన్నారు.

ఆడుకుంటూ దారితప్పారు..

- తప్పినబోయిన ఇద్దరు బాలుర విషయం సోషల్‌మీడియాలో ప్రచారం
- స్థానికులు గుర్తించి.. పోలీసులకు అప్పగింత
- చివరికి తల్లిదండ్రుల చెంతకు చేరడంతో కథ సుఖాంతం
- ఆ రాత్రి ఆటోలో బిక్కుబిక్కుమంటూ గడిపామంటున్న ప్రకాశ్‌



ఇద్దరు బాలులతో వారి తల్లిదండ్రులు

జిన్నారం(పటాన్‌చెరు): ఆడుకుంటూ ఇంటికి దూరంగా వెళ్లి దారితప్పారు. ఆ రాత్రంతా ఆటోలో బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఈ ఘటన జిన్నారం మండలంలోని బొల్లారం మున్సిపల్‌ పరిధిలో మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. కుటుంబ సభ్యులు కథనం ప్రకారం.. బొల్లారం మున్సిపల్‌ పరిధిలోని బాలాజీ నగర్‌లో నివాసముంటున్న 15 ఏళ్ల ప్రకాశ్‌, ఎనిమిదేళ్ల మ్యాచ్యు సోమవారం మధ్యాహ్నం ఆడుకుంటూ ఇంటికి దూరంగా వెళ్లారు. అలా వెళ్లి తిరిగొచ్చే దారిని మరిచారు. ఈ క్రమంలో తల్లిదండ్రులకు విధులు ముగించుకొని ఇంటికొచ్చి వారి కోసం వెతకగా కనిపించలేదు. రాత్రి అయినా చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు తల్లడిల్లారు. మంగళవారం ఈ విషయాన్ని కౌన్సిలర్‌ సుజాత, నాయకులు మహేందర్‌రెడ్డికు సమాచారాన్ని అందించారు. వారు సామాజిక మాధ్యమాల్లో తప్పిపోయిన విషయాన్ని బాగా ప్రచారం చేశారు. ప్రజలు, పోలీసులకు ఆచూకీ కోసం గాలించారు. రాత్రి 7 గంటల ప్రాంతంలో ఓ సెల్‌ఫోన్‌ షాపు వద్ద ఇద్దరు బాలురను స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. వారు తల్లిదండ్రులకు అప్పజెప్పారు. అనంతరం ప్రకాశ్‌ మాట్లాడుతూ, రాత్రి బస్టాప్‌లోని ఓ ఆటోలో ఇద్దరం నిద్రించామని, ఎక్కడ ఉన్నామో తమకు తెలియలేదన్నాడు. ఇంటికి చేరడంపై తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

యువకుడికి యావజ్జీవం

మెదక్‌ మున్సిపాలిటీ/వెల్దుర్తి(తూప్రాన్‌): ప్రేమపేరుతో బాలికను అపహరించి లైంగికదాడికి పాల్పడిన నిందితుడికి 14 ఏళ్ళ కఠిన కారాగారం, రూ.50 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన సెషన్స్‌ జడ్జి లక్ష్మీశారద తీర్పునిచ్చారని ఎస్పీ రోహిణీ ప్రియదర్శిని పేర్కొన్నారు. ఆమె కథనం ప్రకారం.. వెల్దుర్తి మండలం మానెపల్లికి చెందిన ఓ బాలికను అదే గ్రామానికి చెందిన అల్లం సాయిలు పెళ్లి చేసుకుంటానని నమ్మించి 2018 జూలై 9న బైక్‌పై తీసుకెళ్లాడు. తన కూతుర్ని అపహరించి, లైంగికదాడికి పాల్పడ్డాడంటూ బాధితురాలి తండ్రి స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్సై లింగేశ్వర్‌ కేసు ఆధారాలను కోర్టులో సమర్పించడంతో మంగళవారం పై తీర్పు వెలువడిందని ఎస్పీ తెలిపారు.

కేబుల్‌ వైర్ల చోరీ

- విలువ రూ.2.50 లక్షలు

కొల్చారం(నర్సాపూర్‌): 14 వ్యవసాయ మోటార్ల కేబుల్‌ వైర్‌ చోరీకి గురైన సంఘటన మండలపరిధిలోని ఏటిగడ్డ మాందాపూర్‌లో మంగళవారం చోటుచేసుకుంది. రైతులు తెలిపిన వివరాలు.. రైతులు నీటిని తోడేందుకు మంజీరా నదిలో మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. గత ఆదివారం 10 మోటార్ల కేబుల్‌ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. కాగా సోమవారం సోమవారం రాత్రి 9 గంటల వరకు పొలాల వద్దనే ఉండి ఇళ్లకు తిరిగి వచ్చారు. మరుసటి రోజు ఉదయం వెళ్లే సరికి 14 మోటార్ల కేబుల్‌ వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారన్నారు. విలువ 2.50 లక్షల వరకు ఉంటుందన్నారు. ఈ ఘటనపై కొల్చారం స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మూర్ఛతో డీసీఎం డ్రైవర్‌ మృతి

పటాన్‌చెరు టౌన్‌: నీరు తాగేందుకు వెళ్తున్న డీసీఎం డ్రైవర్‌ ఫిట్స్‌తో మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ నాగేశ్వరరావు కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లా తిమ్మానగర్‌కు చెందిన పల్లే రాజు(36) జులై 29న డీసీఎంలో పండ్ల లోడ్‌ తీసుకుని చెన్నై వెళ్లాడు. తిరిగొస్తూ సోమవారం మండలంలోని ఇస్నాపూర్‌ సమీపాన వాహనం రోడ్డు పక్కకు పార్‌ చేసి, తాగునీటి కోసం దిగాడు. నడుచుకుంటూ వెళ్తుండగా ఫిట్స్‌ వచ్చి కిందపడ్డాడు. స్థానికులు అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి పోలీసులు తరలించారు. మంగళవారం మృతుడి సోదరుడు పల్లె సుభాష్‌ ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఫాస్ట్‌ఫుడ్‌ సెంటర్‌లో దూసుకెళ్లిన కారు



కారును బయటకు తీస్తున్న క్రేన్‌

సదాశివపేట (సంగారెడ్డి): వేగంగా వచ్చిన కారు ఫాస్ట్‌ఫుడ్‌ సెంటర్‌లోకి దూసుకెళ్లింది. టేక్మాల్‌ మండలం ఎల్లపేటకు చెందిన శ్రీకాంత్‌తో సహా నలుగురు వికారాబాద్‌లోని అనంతగిరి గుట్ట నుంచి తిరిగి వస్తున్నారు. మార్గమధ్యలో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పట్టణంలో ఉన్న నరసింహ ఫాస్ట్‌ ఫుడ్‌ సెంటర్లోకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో నాలుగు బైకులు దెబ్బతిన్నాయి. హోటల్‌కూ నష్టం వాటిల్లింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఉన్న నలుగురిలో ముగ్గురు పారిపోయారు. ఒకరిని పోలీసులు అదుపులో తీసుకున్నారు.

బిల్లు ఆమోదం హర్షణీయం

ప్రశాంత్‌నగర్‌(సిద్దిపేట): కేంద్రం మత్స్య సంపద యోజనకు రూ.20వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పాస్‌ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ వేణుగోపాల్‌ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కొత్తపల్లి వేణుగోపాల్‌ మాట్లాడారు. మత్స్య సంపద రంగంలో పురుషులకు 50 శాతం, మహిళలకు 60 శాతం సబ్సిడీ కేటాయించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీకి, కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే

- బాధితుడికి సాయం చేసిన రఘునందన్‌రావు



పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

చేగుంట(తూప్రాన్‌): మండలంలోని ఇబ్రహీంపూర్‌ శివారులో కారు పొలాల్లోకి దూసుకెళ్లింది. హైదరాబాద్‌ మోతీ నగర్‌కు చెందిన ఎండీ సోహెల్‌ కారులో దుబ్బాకకు వెళుతున్నాడు. ఈ క్రమంలో ఇబ్రహీంపూర్‌ మలుపు వద్ద పొలాల్లోకి దూసుకెళ్లింది. అదే దారిలో వస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు క్రేన్‌ను తెప్పించి బయటకు తీయించి, గాయాలైన సోహెల్‌ను ఆస్పత్రికి తరలించారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్డు మరమ్మతు చేపట్టక పోవడంతో ఇలా జరిగిందని సమాచారం. అయితే 3 రోజుల్లో మరమ్మతు చేయాలని లేకుంటే ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద నిరసన చేపడతామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

ప్లాస్టిక్‌ ప్యాడ్లతో కేన్సర్‌



మెన్స్ట్రువల్‌ కప్పులు చూపుతున్న శాంతి, చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లు

నంగునూరు(సిద్దిపేట): రుతుచక్రం మహిళలకు రక్షణ కవచంలా పని చేయడమే కాకుండా సృష్టికి మూలం అని జెడ్పీ చైర్‌పర్సన్‌ రోజాశర్మ, పర్యావరణ పరిరక్షకురాలు డాక్టర్‌ శాంతి అన్నారు. మంగళవారం గట్లమల్యాల, రాంపూర్‌, అక్కేనపల్లిల్లో రుతు చక్రంపై అవగాహన కలిపించారు. నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రుతుప్రేమ కార్యక్రమం, మెన్సెస్‌ కప్పుల పని తీరును తెలుసుకునేందుకు సూర్యాపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌ అన్నపూర్ణతో పాటు కమిషనర్‌ మధుసూదన్‌రెడ్డి, మహిళా కౌన్సిలర్లు అక్కేనపల్లికి వచ్చారు. ఈసందర్భంగా రోజా శర్మ మాట్లాడుతూ ప్యాడ్స్‌లో 80 శాతం ప్లాస్టిక్‌ ఉండడం మూలంగా మహిళలు కేన్సర్‌ బారిన పడుతున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణతోపాటు మహిళలు వ్యాధుల బారిన పడకుండా మంత్రి హరీష్‌ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారన్నారు. అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించడంతోపాటు మెన్సెస్‌ కప్పులు అందించేలా కృషి చేశారన్నారు. డాక్టర్‌ శాంతి మాట్లాడుతూ, మెన్సెస్‌ కప్పుల వాడితే వ్యాధుల బారి నుంచి రక్షణ పొందడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. ఇప్పటి వరకు 35 వేల మందికి సిలికాన్‌ కప్పులు అందజేశామన్నారు. సూర్యాపేట చైర్‌పర్సన్‌ అన్నపూర్ణ మాట్లాడుతూ, తమ వద్ద కూడా రుతుప్రేమ నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో డీపీఓ దేవకీదేవి, జెడ్పీటీసీ ఉమ, సర్పంచ్‌ వెంకటేశం, ఎంపీటీసీ తిరుపతి, శ్రీకాంత్‌రెడ్డి, సాయయ్య, సోమిరెడ్డి, కృష్ణారెడ్డి, రమేశ్‌గౌడ్‌, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.